



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అన్నమయ్య

ఆదివారం 17 ఆగస్టు 2025

పేజీలు 8


## అవినీతి పునాదులపై

# "అన్నమాచార్య"



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్‌న్యూస్ :**

కానీ ప్రస్తుత రెవెన్యూ రికార్డులు మాత్రం ఆ సర్వే నెంబరు మొత్తం విస్తీర్ణం అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ పేరిట ఉన్నాయి. అంటే చెరువు మాయమైంది.

**తాళ్లపాకోళ్లు సిద్ధులపల్లోళ్లకు అమ్మేశారు**

చెరువును ఎలా మాయం చేశారని చూస్తే 1085లోని ఆ మొత్తం విస్తీర్ణం 18.82 ఎకరాలతోపాటు 1084 సర్వే నెంబర్లోని మరో 1.84 ఎకరాలు తాళ్లపాకకు

తాళ్లపాక చెరువులో 25 ఏళ్లప్పుడు మొదలైన అన్నమాచార్య ఇంజినీరింగ్ కాలేజీ ప్రస్థానం మొత్తం అవినీతి పునాదులపైనే నడిచింది. ప్రస్తుతం ప్రైవేటు యూనివర్సిటీగా ప్రభుత్వ గుర్తింపు పొందడానికి కూడా అవినీతి మార్గాన్నే ఆశ్రయించి అసాధారణ రీతిలో విజయం సాధించింది. అవినీతి మార్గమని అంత కచ్చితంగా చెప్పడానికి ఆధారం ఏమిటంటే యూజీసీ గుర్తింపు కోసం పంపిన నివేదికలో భూమి యాజమాన్య పత్రాలు లేకుండా వారి యాజమాన్యాన్ని తహసీల్దారు ధృవీకరించినట్లు జతపరచిన సర్టిఫికెట్టు. తాళ్లపాక పాత విలేజ్ మ్యాప్ ప్రకారం 1085 సర్వే నెంబరు కనీసమంటే 5 ఎకరాలు పక్కాగా చెరువులో ఉంది.






# పగలు ఇక్కడ..రాత్రి అక్కడ..



- కోవర్టులకు ఈసారి కలిసి రాలా
- టిడిపి కోవర్టుల కడుపు మంట
- పాచికలు పారలేదు
- రాయబారాలు ఫలించలేదు
- కానీ కోవర్టులపై గురిపెట్టిన అధిష్టానం

**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** పగలు ఇక్కడ రాత్రి అక్కడ ఇదేదో తెరచాటు వ్యవహారం అనుకునేరు కానేకాదు. ఒంటిమిట్ట ఉప ఎన్నికల్లో టిడిపి తరఫున పసుపు కండువా కప్పుకుని, వైసిపి కి విధేయత ప్రదర్శించిన టిడిపిలో ఉన్న కోవర్టుల గురించి. నిద్రాహారాలు మాని అధిష్టానం ఆదేశాలతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని హోదాలకు కూడా మరిచి మంత్రులు, పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, చైర్మన్లు ఇతర నాయకులు రాష్ట్రం నలు వైపుల నుండి ఒంటిమిట్టకు వచ్చి టిడిపి గెలుపు కోసం తమ శక్తి మేర ప్రచారం చేస్తే, ఒంటిమిట్ట మండలంలోకొందరుకోవర్టులుమాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇక్కడ టిడిపి గెలవకూడదని చాలా గట్టిగానే ప్రయత్నించారని పలువురు కార్యకర్తలు ఆగ్రహంవ్యక్తంచేస్తున్నారు.మామూలుగా అయితే ఒంటిమిట్ట మండలంలో ఎన్నికలు జరిగితే మాత్రం వైసిపి వారు ఓడించ కుండానేతామే సరెండరై ఎంతోకొంత పుచ్చుకొని సద్దుమణిగే వారు.అయితేఈసారిఎలక్షన్లో అది స్థానం నుండి పెద్దలే పెత్తనం చేయడం, గ్రామస్థాయి వరకు వారి కనుసన్నల్లోనే ఎన్నికల వ్యవహారం నడపడంతో పాపం ఇంటి దొంగలకు గొంతులో వెలక్కాయ పడ్డట్టు అయ్యింది. అయితే కుక్క తోక వంకర అన్నట్లు ఇంతమంది పార్టీ నుండి గెలుపు కోసం ప్రచారం చేస్తుంటే కొందరు మాత్రంపగలు టిడిపి నాయకుల వద్ద ప్రగల్బాలు పలుకుతూ రాత్రులు మాత్రం వైసీపీకి తొత్తులుగా మారి పనిచేస్తూ ఇక్కడి సమాచారం మొత్తాన్ని వారికి అందిస్తూ బాగానే కోవర్ట్ పాలిటిక్స్ నడిపారని కార్యకర్తల బహిరంగంగా చర్చించుకుంటున్నారు.అసలు సొంత పార్టీ కోసం కలిసి ముందుకు వచ్చేందుకు,పార్టీ కి పని చేసేందుకు కూడా డబ్బులు ఇస్తేనే కదిలిన కొందరు కోవర్ట్ల గురించి అధిష్టానం దృష్టి సారించింది.అయితే ఇలాంటి కోవర్టు పాలిటిక్స్ నడిపిన కోవర్టుల గురించి ముందే తెలుసుకున్న పార్టీ పెద్దలు పక్కా ప్రణాళికతో ముందుకు పోవడంతో ఒంటిమిట్టలో తెలుగుదేశం జెండా ఎగిరింది. అయితే ఈ విజయాన్ని కూడా జీర్ణించుకోలేని కోవర్టులులో లోపలే మదనపడుతూ ఎలాగైనా

మిగతా 2లో

## మదనపల్లెలో దారుణ హత్య

- హత్య చేసి రైల్వే ట్రాక్ వద్ద పడేసి ఆత్మహత్యగా చిత్రీకరణ
- రంగంలోకి దిగిన తాలూకా,కదిరి రైల్వే పోలీసులు



**మదనపల్లి టౌన్, మేజర్‌న్యూస్ :** మదనపల్లె మండలంలో గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్యకు గురైయ్యాడు. శనివారం ఉదయం 6.30 గంటలకు హత్య వెలుగు చూసిన తీవ్ర కలకలం రేపుతోంది.ఈ విషాదకర ఘటనకు సంబంధించి స్థానికులు,తాలూకా పోలీసుల కథనం మేరకు వివరాలు. అన్నమయ్య జిల్లా,మదనపల్లి మండలం,చిన్నతిప్పసముద్రం గ్రామం,రైల్వే స్టేషన్‌కి అనుకుని ఉన్న రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పైన అర్ధరాత్రి ఓ గుర్తు తెలియనివ్యక్తిదారుణ హత్యకు గురైయ్యాడు.కాళ్ళు,చేతులు కట్టేసి

మిగతా 2లో

## కృష్ణుని బోధించిన సారాంశంను

# ప్రతి ఒక్కరు పాటించాలి



- కృష్ణాష్టమి వేడుకల్లో చమర్తి,
- నందలూరు మదన గోపాలపురంలో ప్రజలతో కలిసి వేడుకల్లో పాల్గొన్న పార్లమెంటు అధ్యక్షులు
- ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించిన చమర్తి,
- ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు

**రాజంపేట,నందలూరు, మేజర్‌న్యూస్ :** శ్రీకృష్ణుని కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, శ్రీకృష్ణుడు బోధించిన సారాంశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శనివారం కృష్ణాష్టమి సందర్భంగా రాజంపేట మండలం మదన గోపాలపురం, నందలూరు మండల ప్రజలతో కలిసి కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికి





# మదనపల్లెలో దారుణ హత్య

అతికిరాతకంగాహత్యచేసిమృతదేహాన్ని తీసుకొచ్చి రైలు పట్టాలకు సమీపంలో పడేసి వెళ్లారు.అర్థనగ్నం చేసి,కాళ్లు చేతులు కట్టేసి దారుణంగా చంపేశారు. ముంచేతులుకమిలిపోయి,రక్తగాయాలుఉండడం,శరీరంపై కర్రలు ఇనుపరాలతోకొట్టినట్లువాతలుపడికమిలిఉండడం చూస్తుంటే ఎవరో పథకం ప్రకారం హత్య చేసి మృతదేహాన్ని తీసుకొచ్చి రైలు పట్టాల వద్ద పడేసి ఆత్మహత్యగా చిత్రీకరించినట్లు తెలుస్తోంది.మదనపల్లె తాలూకా పోలీసు అనుమానస్పద మృతికేసునమోదుచేసిదర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కళా వెంకటరమణ తెలిపారు.

# కృష్ణుని బోధించిన సారాంశంను ప్రతి ఒక్కరు పాటించాలి

మేళా తాళాలతో ఆహ్వానం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలతో కలిసి కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని శ్రీకృష్ణుని కృపతో ప్రతి ఒక్కరు సుభిక్షంగా ఉండాలని, శ్రీకృష్ణుని లాగా ప్రతి ఒక్కరూ మధ్య ఉన్న మనుషులకు అండగా నిలిచి సాయం చేసే గుణాన్ని ఏర్పరచుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, శరత్ కుమార్ రాజు, విశ్వనాథ రాజు, నందలూరు టిడిపి మండల అధ్యక్షుడు జంగం శెట్టి సుబ్బయ్య. భాను గోపాల్ రాజు, క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, శ్రీధర్ సుబ్బరాయుడు, కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ చౌదరి, సుబ్రహ్మణ్యం నాయుడు, బిజెపి నాయకులు మహేష్ రాజు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పోలి శివకుమార్, తెలుగు యువత అధికార ప్రతినిధి పాండురాజు, నందకుమార్ నాయుడు, చలపతి, సాయి, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు.



# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

– సీఐ అనిల్ కుమార్

**కలికిరి మేజర్‌న్యూస్:** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కలికిరి సిఐ అనిల్ కుమార్ వాహనదారులను హెచ్చరించారు. శనివారం కలికిరిలో ఆయన వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా రికార్డులు కలిగి ఉండాలని హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఆదేశించారు. నిబంధనలు అతిక్రమించిన ఎడల వారిపై కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.



# పగలు ఇక్కడ..రాత్రి అక్కడ..

(మొదటి పేజీ తరువాయి)

ఒంటి మిట్టలో టిడిపి బలోపేతం కాకూడదు, పెత్తనం అంతా మా చేతుల్లోనే ఉండాలి, అనే ఉద్దేశంతో పోలింగ్ రోజున కూడా తమకు తెలిసిన వారందరికీ వారు టిడిపికి ఓటు వేసేందుకు మొగ్గు చూపిన బెదిరించి మరీ వైసీపీకి వెయ్యమని కొందరు నాయకులు చెప్పడం చూస్తుంటే అసలు స్వార్థ రాజకీయాలకు ఎంతోమంది కష్టాన్ని బలంగా పెడుతున్న ఇలాంటి వ్యక్తులకు తగిన శాస్తి చేయాలని పలువురు తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు టిడిపి పెద్దలు మాట్లాడుతున్న మాటలు, ఆదేశాలు వెంటనే అవతల పార్టీ వ్యక్తులకు చేరడం, టిడిపి ఏజెంట్ల లిస్టుతో సహా రేపు ఏమి జరగబోతుందో తెలియజేయడం, కొన్ని ప్రాంతాలలో ఎలక్షన్ జరిగే రోజు ఉదయం రెండు గంటలకు కూడా వైసీపీ నాయకులతో చర్చలు జరపడం, ఒంటిమిట్టలో టిడిపి గెలిస్తే ఎక్కడ తమకు కాని వారికి పేరు వస్తుందని ఉద్దేశం అధికమవడం, ఇలా ఒకటేమిటి టిడిపి పార్టీ విజయం కంటే వైసీపీతో అనుబంధమే ముఖ్యమై కొంతమంది నాయకులు కోవర్టులుగా పని చేశారనేది ఒంటిమిట్ట ప్రజల మాట. ఇందుకు సాక్ష్యం కావాలంటే ఎలక్షన్ ముందు రోజు టిడిపి పార్టీ కోసం పనిచేసిన అనేకమంది నాయకుల కాల్ లిస్ట్ చెక్ చేస్తే అందులో మెజార్టీ నెంబర్లు వైసిపి వారియే ఉంటాయి. మరి ఇన్నాళ్లు ఒంటిమిట్టలో టిడిపి జెండా ఎగరడం లేదు అంటే అందుకు నిందించాల్సింది ప్రజలను కాదు. డబ్బు ఆశతో ప్రత్యర్థి పార్టీలకు అమ్ముడుపోతున్న కోవర్ట్ నాయకులకి. మరి ఇలాంటి కోవర్టు నాయకులను పెట్టుకొని కూడా విజయం సాధించిన టిడిపి అగ్ర నాయకులకు, నిజాయితీగా పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు, మద్దతు ప్రకటించిన కూటమినాయకులకుఇక ఖచ్చితంగా శుభాకాంక్షలు చెప్పవలసిందే. ఇప్పటికైనా తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే వెధవ రాజకీయాలను మానుకొని, అన్నం పెట్టిన పార్టీకి సున్నం పెట్టకుండా బతికినంత కాలం ఏ పార్టీలో పని చేస్తే ఆ పార్టీ విజయానికి కృషి చేస్తే నాయకులకు విలువ ఉంటుందని, అలా కాకుండా స్వార్థ రాజకీయాలు చేస్తూ ప్రాంత అభివృద్ధికి కూడా కృషి చేయకుండా, విభేదాలు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తూ ప్రత్యర్థ పార్టీలకు మంచి చేసే కోవర్టు నాయకులకు భవిష్యత్తులో ఎటువంటి జాతిలా నిలిచిపోవాల్సిందేనని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి కోవర్టుల చెంప చెల్లుమనేలా ఒంటిమిట్టలో టిడిపి విజయం దక్కడం నిజంగా శుభ పరిణామం.మరి తిన్నింటి కూడు లెక్కపెట్టిన పసుపు కండువా కప్పుకున్న తోడేళ్లు కు టైమ్ దగ్గర పడింది అనేది ముమ్మాటికి సత్యం.మరి వైసీపీ కి స్వామి భక్తిని ప్రదర్శించే టిడిపి వారికి తగిన బుద్ధి చెప్తేనే భవిష్యత్తులో ఒంటిమిట్టలో టిడిపి బలోపేతం అవుతుందని పలువురు తెలుగు తమ్ముళ్లు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# అవినీతి పునాదులపై "అన్నమాచార్య"

(మొదటి పేజీ తరువాయి)

చెందిన గోపవరం జవ్వారెడ్డి కుమారులు కృష్ణారెడ్డి, రామిరెడ్డి సిద్ధులపల్లెకు చెందిన చొప్పా నారాయణరెడ్డి భార్య రాజమ్మ, కుమారులు యల్లారెడ్డి,లక్ష్మీకర్‌రెడ్డిలకు విక్రయించినట్లు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ (529/1992) ఉంది. దాని నకలు తీసుకుని చూస్తే తెలివైనవాడు సరిగా చదవకుండా పరీక్ష రాసినట్టుంది. గుర్తున్న సరైన పదం పదేపదే అర్థమయ్యేలా రాస్తారు, గుర్తు లేనిది అర్థం కాకుండా గీకేస్తారు. ఇది కూడా అచ్చు అలాగే ఉంది (అనుమానం ఉన్నోళ్లు చెక్ చేసుకోవడానికి వీలుగా పైన డాక్యుమెంట్ నెంబర్ కూడా ఇచ్చాము).

**అమ్మినోళ్ల పేర్లు ఒకటికి పదిసార్లు అవసరమా?**

పైగా విక్రయదారుల పేర్లు మొదటి పేజీలో ఐదుసార్లు, రెండో పేజీలో ఐదు సార్లు,మూడో పేజీలో మూడుసార్లు ఉన్నాయి. అంటే మొత్తం 13 సార్లు ఉన్నాయి. మొదటి పేజీలో పేర్లు ఎలా రాశారో కూడా చూద్దాం. మొదటిసారి కృష్ణారెడ్డి, రామిరెడ్డి పేర్లు తెలుగులో ఉన్నాయి. ఆ తర్వాత రామిరెడ్డి పేరు మాత్రం ఇంగ్లీషులో ఉంది. రెండో చోట రెడ్డి అనే ఇంగ్లీష్ అక్షరాల్లో ఆర్ స్మాల్ లెటర్ ఉంది. మూడోచోట ఆర్ క్యాపిటల్ లెటర్ ఉంది. నాలుగోచోట ఆర్ స్మాల్ లెటర్ ఉంది. పైగా పైనంతా రామి రెడ్డి అని విడదీసి రాసినోళ్లు ఇక్కడ మాత్రం రామిరెడ్డి అని కలిపి రాసేశారు. ఈ వ్యవహారం ఎలా ఉందంటే సినిమాకని చెప్పి పబ్బుకెళ్లి ఇంట్లో నమ్మించడానికి సినిమా టిక్కెట్లు తెచ్చి ఏ జేబు చూసినా దొరికేలా ప్రతి జేబులోనూ పెట్టుకున్నట్టు ఉంది. ఎందుకింత వెటకారంగా చెప్పాల్సి వస్తోందంటే డాక్యుమెంట్ అనేది ఎవరు పడితే వాళ్లు ఎలా పడితే అలా రాసేది కాదు. అందుకోసం ప్రత్యేకంగా డాక్యుమెంట్ రైటర్లు ఉంటారు. ఒక ప్రత్యేకమైన శైలి ఉంటుంది.

**సబ్ రిజిస్ట్రార్ సీల్ లేదు**

అదిఏకార్యాలయమైనాఒక అధికారిక పత్రం తయారు చేసేటప్పుడు సంబంధిత అధికారి సంతకంతోపాటు కార్యాలయ ముద్ర (సీల్) కూడా ఉండి తీరాలి. ఇది పత్రం యొక్క ప్రామాణికతను నిర్ధారిస్తుంది. అలా లేకపోతే దాని ప్రామాణికతపైపలుసందేహాలుతలెత్తుతాయి.పైగాసబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇంకా పకడ్బందీగాఉండాలో.పైనచెప్పినడాక్యుమెంట్‌నకలులో సబ్ రిజిస్ట్రార్ సంతకం ఉందిగానీ, సీల్ లేదు. ఆ పేజీని కూడా ఇక్కడ ప్రచురిస్తున్నాం. ఈ రకంగా తప్పుడుపద్ధతుల్లోచెరువును దక్కించుకున్న వాళ్లు 1998లో దాన్ని తమ ట్రస్టుకు మళ్లించారు.ఆ డాక్యుమెంట్ కథాకమామీషు మరో కథనంలో తెలుసుకుందాం.

# వైద్యఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన బిజెపి నాయకుడు పసుపులేటి గోపి



**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్:** మండలంలోని ముఖ్య పర్యాట కేంద్రమైన హార్సిలీహిల్స్ నందు శనివారం బస చేయడానికి విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవుని బి.కొత్తకోటకు చెందిన బిజెపి యువ నాయకుడు పసుపులేటిగోపి మర్యాదపూర్వకంగా కలిశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చిత్తూరులో జరిగిన వేడుకల్లో పాల్గొని ,అనంతరం బి.కొత్తకోట మండలంలోని హార్సిలీహిల్స్ నందు విడిది చేశారు.ఇందులో భాగంగా స్థానిక బిజెపి నాయకులతో మంత్రి సత్య కుమార్ యాదవుని కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లా లని సూచించార న్నారు.అదే విధంగా మూడు పార్టీల



నాయ కులు కలిసి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాల న్నార న్నారు. కూటమి ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి పెద్దపీట వేస్తోందని,స్థానికంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. మంత్రి సూచనలు మేరకు నడుచుకొని బిజెపి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని పసుపులేటి గోపి స్పష్టం చేశారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రికి వినతి

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం సమస్యలు పరిష్కరించి ప్రక్షాళన చేయాలని తంబళ్లపల్లె మండల బిజెపి నాయకులు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిసత్యకుమార్‌యాదవ్ ను కోరారు. శనివారం బిజెపి మండల అధ్యక్షుడు దండువారిపల్లి రమణ, మాజీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మగ్గాలు లక్ష్మయ్య కార్యకర్తల బృందం హార్సిలీ హిల్స్ లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ని కలిసి తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏడు మందికి ముగ్గురే డాక్టర్లు ఉండి సకాలంలో వైద్య సేవలు అందక పోవడం,పోస్టుమార్టం నిర్వహణ లేకమదనపల్లికువెళ్లాల్సివస్తోందని, కోట్ల రూపాయలతోనూతనంగానిర్మించిన భవనం నిరుపయోగంగా ఉందని వెంటనే ప్రారంభించి నిరుపేద రోగులకు ఆధునిక వైద్య సౌకర్యాలతో పాటు మహిళలు, పిల్లల కు మెరుగైన వైద్య సేవలకు సహకరించాలని వినతిపత్రం ఇచ్చారు. ఇందుకు మంత్రి వెంటనే స్పందించి తంబళ్లపల్లెకు నాకు ఎనలేని అనుబంధం ఉందని మండల నాయకులను పేరుపేరునా పిలిచి క్షేమ సమాచారం అడిగి తెలుసుకుని మండలంలోని సమస్యలపై ఆరా తీశారు. తంబళ్లపల్లె ప్రభుత్వాసుపత్రి సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.



# కమనీయం రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కల్యాణం





**రాజంపేట, మేజర్‌న్యూస్ :** పట్టణ శివారుల్లోని వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకొని శనివారం రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం ఆద్యంతం కన్నుల పండువగా సాగింది. తొలుత కల్యాణ ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలతో, ప్రత్యేక పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేకంగా తయారు చేసిన వేదికపై కొలువు దీర్చారు. అనంతరం ఆలయ పురోహితులు రాజేంద్రన్ నాగేశ్వర స్వామి నేతృత్వంలోస్వామివారికల్యాణక్రతువును వేదమంత్రోత్సనలతో కమనీయంగాజరిపించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవంలో రాజంపేట నలుమూల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దీంతో వేణుగోపాల స్వామి ఆలయం భక్తులతో నిండిపోయింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తులు ఆధ్యాత్మిక తన్మయత్వంలో ఉన్నారు. ఈసందర్భంగా ఆలయ పురోహితులు నాగేశ్వర స్వామి కృష్ణాష్టమి విశిష్టతను భక్తులకు తెలియ చేశారు. పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులకుఆలయకమిటీ ప్రతినిధులు ఎలాంటి అసౌకర్యం జరగకుండా భారీ ఏర్పాట్లు చేశారు. అలాగే భక్తులకు ఆలయ కమిటీ ప్రతినిధులు తీర్థ ప్రసాదాలు అందచేయడంతో పాటు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. కళ్యాణం అనంతరం కళ్యాణ ఉత్సవ మూర్తులు పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. స్వామి వారి ఊరేగింపు సందర్భంగా పలువురు భక్తులు బ్యాండ్ వాయిద్యాలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ, పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చుతూ ముందుకు సాగారు. దీంతో పట్టణంలో కోలాహల వాతావరణం నెలకొంది.



# ప్రతి ఒక్కరి అవసరానికి వెంటనే స్పందించే ప్రభుత్వం మనదే

## ముఖ్యమంత్రి సహాయనిధి చెప్పిన అందించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** వై కోట గ్రామానికి చెందిన అంకేపల్లి సత్యనారాయణకి 83,834 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఓబులవారిపల్లె మండలం, వై కోట గ్రామానికి చెందిన అంకేపల్లి సత్యనారాయణ కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 83,834 విలువైన చెక్కును బాధితునికి స్వయంగా ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ అందజేశారు. అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలు ఏ సమస్యలో ఉన్నా, కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది. ఇది ప్రభుత్వ నిబద్ధతకు ప్రతీక. ప్రతి ఒక్కరి అవసరానికి వెంటనే స్పందించే ప్రభుత్వం మనదే. ఈ సహాయం బాధితులకు ఒక వెలుగుని అందిస్తుంది. ప్రజల జీవితాలలో సంతోషం నింపడం, అవసరమైనప్పుడు అండగా నిలవడం మన సీఎం ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పుల్లంపేట మండలంలో సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ





**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వవిఫ్ అరవ శ్రీధర్ చేతుల మీదుగా స్వయంగా బాధిత కుటుంబాల దగ్గరకి వెళ్లి సిఎంఆర్‌ఫండ్ చెక్కులను అందజేశారు. కేతరాజు పల్లి గ్రామానికి చెందిన పంజగల లక్ష్మమ్మకు ఒక్క లక్ష యాభై వేల రూపాయలు, చౌప్పవారిపల్లెకు చెందిన కీర్తిశేషులు పోలి నరసింహారెడ్డి పేరుమీద వారి సతీమణి నాగమ్మకు తొంబయి వేల రెండు వందల అరవై ఆరు రూపాయలు, పుల్లారెడ్డిపల్లికి చెందిన ఆదిమూలం లక్ష్మీదేవికి ఇరవై ఆరు వేల రెండు వందలపదునెనిమిది రూపాయలు,బావికాడ పల్లెకు చెందిన కామినేనిలక్ష్మయ్యకు ఒక్కలక్ష పదునెనిమిదివేల రెండు వందల యెనబయి రూపాయలు విలువ గల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగాఅరవ శ్రీధర్ మాట్లాడుతూ సీ.ఎం సహాయ నిధి నుండి బాధితులకు ఆర్థిక సహాయం చెక్కులు రావడానికి రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మరియు కడప జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ ముక్కారూపానంద రెడ్డి కృషి చాలా ఉందని, ప్రజలు ఏ సమస్యలో ఉన్నా, కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ఇది ప్రభుత్వ నిబద్ధతకు ప్రతీక,ప్రతి ఒక్కరి అవసరానికి వెంటనే స్పందించే ప్రభుత్వం మనదే అని, ఈ సహాయం బాధితులకు ఒక వెలుగుని అందిస్తుందని ప్రజల జీవితాలలో సంతోషం నింపడం, అవసరమైనప్పుడు అండగా నిలవడం మన సీ.ఎం ప్రధాన లక్ష్యంఅని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు,ఆరె సుధాకర్ నాయుడు ,పోలి జగదీశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిన్నం శివయ్య, వెంకటసుబ్బయ్యయాదవ్,మారోతుమల్లి,దేవినేనిశ్రీరామ్ పంజగల వెంకటసుబ్బయ్య, మణికంఠకర్ణంరాజానాయుడు,పచ్చా హరికృష్ణ,రెడ్డియ్య నాయుడు,ఎన్‌డిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## స్వగ్రామం ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి



**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** శనివారం రోజు ఉదయం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన స్వగ్రామం బోరెడ్డిగారి పల్లి లో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. అలాగే ప్రజలుప్రభుత్వంఅందించేసంక్షేమ పథకాలనుసద్వినియోగంచేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలోభాగంగాకొంతమంది అధికారులు,నేతలుప్రజలుమంత్రికి దుశాల వలు పుష్పగుచ్ఛంతోసత్కరించి సన్మానించారు..

# ఉత్తమ డిపో మేనేజర్‌గా అవార్డు అందుకున్న నిర్మల

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు డిపో మేనేజర్ బి. నిర్మల స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాయచోటిలో శుక్రవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, చేతుల మీదుగా ఉత్తమ డిపో మేనేజర్ గా అవార్డు తీసుకున్నారు. ఈమె తిరుపతి లోని మంగళం డిపో నుండి బదిలీపై ఈ సంవత్సరం ఫిబ్రవరి ఒకటో తేదీ పీలేరు డిఎం గా బాధ్యతలు తీసుకున్నారు 1980 లోఆర్టీసీని జాతీయం చేసినప్పుడే పీలేరు డిపోను ప్రారంభించారు. ప్రస్తుతం డిపోలో 416 మంది కార్మికులు పనిచేస్తున్నారు. అద్దె బస్సులతో కలిపి 87 ఉన్నాయి. బాధితులు తీసుకున్న వెంటనే పీలేరు పుంగనూరు రాయచోటి చంద్రగిరి నియోజకవర్గాల పరిధిలో గ్రామీణ ప్రాంతాలలోని రోడ్లన్నీ పరిశీలించారు. వీటిలో 20 శాతం గ్రామీణ ప్రాంతాలు ఉన్నాయి. డిపోఆదాయంతగ్గకుండాఎప్పటికప్పుడుకార్మికులు ప్రత్యేకించి మహిళా కండక్టర్లు ల సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు.



గతంలోఇక్కడపనిచేసినడిఎంలకుకానీ అవార్డు రాలేదు. మొట్ట మొదటిమహిళాడిఎంగాఉన్ననిర్మలకుఅవార్డు రావడం మాకు ఎతో గర్వంగా ఉందని కార్మికులు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యం నాపై పెట్టిన బాధ్యతలను డిపో ఆదాయము అభివృద్ధికి మరింత పట్టుదలతో కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

## శ్రీకృష్ణుడి అలంకారంలో చిన్నారులు



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా అత్యంత వైభవంగా భాగ్యసభలతో జరుపుకున్నారు. శనివారం, విష్ణు ఆలయాలను ప్రజలు సందర్శించి మొక్కలు తీర్చుకున్నారు. ఇంటిలో చిన్న పిల్లలను శ్రీకృష్ణుడి అలంకారంలో చిన్నారులు అలరించారు. వాసుదేవో నమోనమః చిన్నారులు స్వామిని కీర్తించారు. చిన్నారుల తల్లిదండ్రులు చూడ ముచ్చటగా కృష్ణుడి అవతారాన్ని పిల్లలకు అలంకరించి పిల్లలనుచూసికృష్ణ భగవానుని చూసినట్లుగా ఊహించి తరించారు. హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ హరే హరే అంటూ ఇంటిల్లిపాలి స్వామి వారిని ప్రార్థించారు. విష్ణు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు ఆలయాల విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగాన్ని అందజేశారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఆకట్టుకున్న స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు



విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్ ప్రధానం



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** రాయచోటి పోలీస్ పెరేడ్ గ్రౌండులో అత్యంత ఘనంగా నిర్వహించిన 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన 110 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారని జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ప్రదర్శించిన మార్చ్ ఫాస్ట్ (కవాతు) పలువురిని ఆకర్షించిందన్నారు. అనంతరం కవాతులో పాల్గొన్న విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్ ప్రధానం చేశారు. జిల్లాలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నందు విశిష్ట సేవలు అందించిన గురునాథరెడ్డి, కబ్ మాస్టర్, శాంతి ప్రియ, గైడ్ కెప్టెన్, బి నీలిమ, ఫ్లాక్ లీడర్, పఠాన్ మహమ్మద్ ఖాన్, అడ్వాన్స్ స్కౌట్ మాస్టర్, సుజాత అడ్వాన్స్ గైడ్ కెప్టెన్ లకు రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖా మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ మసూదన్ రావు చేతులమీదుగాప్రశంసాపత్రాలను అందజేశా రు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి సుబ్రమణ్యం, స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి, స్కౌట్ మాస్టర్లు లక్ష్మిరెడ్డి, వల్లూరు మహమ్మద్ ఇలియాస్, మునిరత్నం, గైడ్ కెప్టెన్ కొండూరు మదీనా, ఏఎస్ఓసి లక్ష్మీకర్, వివిధ మండలాల యూనిట్ లీడర్లు పాల్గొన్నారు.

## నమ్ముకున్న కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటా

తంబళ్లపల్లి మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ స్పష్టం – దాడిలో గాయపడిన నటరాజ్ నాయక్,సాగర్ కుమార్లకు పరామర్శ



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** నమ్ముకున్న కార్యకర్తల కోసం ఎంత దూరమైనా వెళ్తానని తంబళ్లపల్లి మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ స్పష్టం చేశారు.శు క్రవారం మదనపల్లె సమీపంలోని చిప్పిలి వద్ద గుర్తుతెలియని వ్యక్తుల దాడిలో రాజంపేట పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు మరియు అవికే నాయక్ తండా సర్పంచ్ నటరాజ్ నాయక్,తంబళ్లపల్లి నియోజకవర్గం ఐటీడీపి అధ్యక్షులు సాగర్ కుమార్లను పరామర్శించిన అండగా ఉంటానని వారి కుటుంబాలకు భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో దాడుల సంస్కృతి మంచిది కాదన్నారు.తాను రాజకీయాల్లో 20 ఏళ్లుగా ఉన్నానని,సొంత పార్టీ వారిపైన దాడి చేయడం ఇప్పుడే చూస్తున్నా న న్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినందుకు దాడి చేయడం విడ్డురంగా ఉంద న్నారు.తననునమ్ముకున్ననాయకులు,కార్యకర్తలనుకాపాడు కుంటానన్నారు. దాడి చేసిన వారిని,అందుకు ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవా లని మదనపల్లి డి.ఎస్.పి మహేంద్రని చరవాణిలో కోరారు. అదేవిధంగా పార్టీకినష్టంకలిగించేవిధంగావ్యవహరించకూడదని,అనుచిత పోస్టులు పెట్టొద్ద ని టిడిపి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లి నియో జకవర్గంటిడిపిపలుమండలాలఅధ్యక్షులు,క్లస్టర్ఇంచార్జు,యూనిట్ ఇం చార్జు లునియోజకవర్గంనాయకులు,కార్యకర్తలు,టీడీపీఅభిమానులు పాల్గొన్నారు.



## ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న జయంతి

సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఉద్యమాన్ని నడిపిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న – అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు జిల్లా పోలీసు ప్రధాన కార్యాల యంలో శనివారం రోజు సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ భారతదేశంలో సర్ధార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్ధార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి లచ్చన్న అన్నారు. లచ్చన్న సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయ కులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళారు. తెలుగువారిరాజకీయ జీవనములో స్వాతంత్ర్యానికి ముందు, తరువాత ప్రభావితము చేసిన నాయ కుడులచ్చన్నఅన్నారు.గౌతు లచ్చన్న మెట్రిక్యు లేషన్‌చదువుతుండగానే 21వ ఏట గాంధీజీపిలుపు విని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్య మంలో



చేరాడు. 1930లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్ర హానికిపిలుపునిచ్చారు.దీనికి ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఉద్యమాన్ని నడిపా రన్నారు.1932వ సంవత్సరంలో శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొంటున్న లచ్చన్నని బంధించి రాజమండ్రి జైల్లో ఐదు మాసాలు ఉంచారు. గాంధీజీ నడిపిన ఉద్యమాలలో భాగమే అంటరా నితనం నిర్మూలన. ఆ ఉద్యమంలో బాగమైన లచ్చన్న అంటరానితనం మీద కత్తి ఝుళిపిం చారు.స్వాతంత్ర్యోద్యమంలో చివరి పోరాటం అయిన క్విట్ ఇండియా ఉద్యమం. 1942లో జరిగిన ఈ ఉద్యమంలో పాల్గొన్న లచ్చన్నని ప్రభుత్వం అతి ప్రమాదకరమైన వ్యక్తిగా గుర్తించి, ఆయనను పట్టి ఇచ్చిన వారికి పదివేల రూపాయల బహుమతిని ప్రకటించిందన్నారు. చివరకు ప్రభుత్వమే అతనిని బంధించి మూడేళ్ళు జైల్లో ఉంచి 1945 అక్టోబరులో విడుదల చేసింది. ఆనాటి నుంచి లచ్చన్న ఆంధ్ర అగ్రనాయకులలో ఒకరైనారు. ఒక నాయకుడిగా, గౌతు లచ్చన్న ఎప్పుడూ పేద ప్రజల సంక్షేమం కోసమే కృషి చేశారు. రాజకీయాలలో పారదర్శకత, నిజాయితీ, మరియు ప్రజాసేవకు ఆయన ఒక మంచి ఉదాహరణ. ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను మనం అందరం అనుసరించాలి. ఈ సందర్భంగా ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకుని, మనం కూడా మన వంతుగా సమాజ సేవలో పాలు పంచుకోవాలని అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్, వి.జె.రామకృష్ణ, యస్ఐ లు, ఆర్ఎస్ లు, పోలీసు సిబ్బంది, హోంగార్డులు పాల్గొని "సర్దార్ గౌతు లచ్చన్న" చిత్ర పటానికి పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు.

## సుబ్రహ్మణ్యం స్వామికి ఆడి కృతిక పూజ

దేవసేన శ్రీవల్లి సమేతుడై సుబ్రహ్మణ్యం స్వామి ప్రత్యేక దర్శనం



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** శ్రీ భువనేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి,శివాలయంలోశనివారం,ఆడికృతికసందర్భంగా సుబ్రహ్మణ్యం స్వామికి పంచామృతాభిషేకాలు ప్రత్యేక ఆడికృతిక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులుసురేంద్రశర్మ,పవన్‌శర్మ,లు సుబ్రహ్మణ్యం స్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేకఅలంకారంలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. దేవసేన శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, దర్శనార్థం హత్తులు ఆలయానికి పోటెత్తారు. స్వామివారి ఆడి కృతిక పూజలో భక్తులు పాల్గొని తరించారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు తీర్థప్రసాదాలు ఆలయ నిర్వహకులు అందచేశారు.

## అవార్డు విధి బాధ్యతను మరింత పెంచింది



**సంబేపల్లి మేజర్ న్యూస్:** 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తనకు అందిన అవార్డు విధి బాధ్యతను మరింత పెంచిందని సంబేపల్లి ఎస్సై భక్తవత్సలం శనివారం తెలిపారు. సంబేపల్లి మండల సబ్ ఇన్స్పెక్టర్ విధులు నిర్వహిస్తున్నతనసేవలనుగుర్తించి ప్రశంస పత్రం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా కేంద్రం రాయచోటి లో జిల్లా పోలీస్ పేరెడ్ గ్రౌండ్ నందు రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో నీతి నిజాయితీగా పనిచేసినప్పుడే ఎంతో గర్వంగా ఉంటుందన్నారు. ఈ ప్రశంస లభించడం విధుల పట్ల తనమీద మరింత బాధ్యతను పెంచినట్లు తెలిపారు.

## మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్శిటీలో నూతన నియామకాలు

– యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీకి కొత్త నియామకాలను యూని వర్సిటీ ఛాన్సలర్ మరియు వ్యవస్థాపకుడు డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ (ఇన్ – ఛార్జ్),యూనివర్సిటీ రిజిస్ట్రార్ గాను మార్పురి ప్రతిభ అదనపు రిజిస్ట్రార్ (ఆర్థిక అండ్ వ్యయం)గాను డాక్టర్ సాయి కుమార్ కంట్రోలర్ అఫ్ ఎక్సమినేషన్ (ఇన్–ఛార్జ్)గా నియమితుల య్యారని ఆయన అన్నారు.యూనివర్సిటీ ఛాన్సలర్ మరియు వ్యవ స్థాపకుడు డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి వీరికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్రో–ఛాన్సలర్ ఎన్.ద్వారకా నాథ్, యాక్టింగ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సి.యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
ఆదివారం 17 ఆగస్టు 2025

## ఉత్తమ ఏఎస్ఐ పురస్కారం అందుకున్న కరీంఉల్లా



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన అధికారులకు ఉత్తమ అధికారి పురస్కారాలనుఅందజేశారు.ఇందులోభాగంగా రాయచోటిలో రాష్ట్ర మంత్రివ మండిపల్లి రాంప్రసాద్, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చముకూరి,ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ కరీంఉల్లా మాట్లాడుతూ తాను చేసిన సేవలకు గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం తనను పురస్కారంతో సత్కరించడం ఆనందంగా ఉందన్నారు.ఈ పురస్కారం తనపై బాధ్యతను మరింత పెంచిందన్నారు. భవిష్యత్తులో ప్రజల పట్ల ఫ్రెండ్లీ పోలీస్ అన్న పదానికి న్యాయం చేస్తూ ప్రజలకు, చట్టపరమైన న్యాయంకిమరింతకృషిచేస్తానన్నారు.ఉత్తమ ఏఎస్ఐ పురస్కారం అందుకున్న బి.కొత్తకోటఏఎస్ఐకరీంఉల్లాకి పలువురు మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు బి.కొత్తకోట పోలీస్ స్టేషన్ సిబ్బంది,శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ విఆర్ఓగా అవార్డు అందుకున్న ఎర్రయ్య



**కేవి పల్లి మేజర్‌న్యూస్ :** పీలేరు నియోజకవర్గం కె.వి పల్లి మండలం కె.వి పల్లి సచివాలయానికి చెందిన గ్రామ పరిపాలన అధికారిగా పనిచేస్తున్న చిన్న ఎర్రయ్య 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం రాయ చోటిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చేతులు మీదుగా ఉత్తమ వీఆర్వో అవార్డు అందుకున్నారు. యువకుడైన చిన్న ఎర్రయ్య గతంలో పీలేరు విఆర్ఓగా పనిచేశారు.ఆయన పరిధిలో రైతులకు విద్యార్థులకు వ్యాపరస్తులకు తన వంతు సహకరించారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కె.వి పల్లి మం డలానికి బదిలీ అయ్యారు. అక్కడ కూడా పనుల నిమిత్తం తనకోసం వచ్చేవారిని ఇబ్బందులు పెట్టకుండా సహకరించారు. ఈ సందర్భంగా చిన్న ఎర్రయ్య మాట్లాడుతూ అవార్డు రావడం అంటే నాపై బాధ్యత మరింత పెరిగిందని అధికారుల నమ్మకాన్ని వమ్ము చేయనని ఆయన తెలిపారు.

## నేడు రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల పెన్షనర్ల సమావేశం

**సుండుపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన సుండుపల్లి లో ఆదివారం రాష్ట్రప్రభుత్వరిటైర్డ్ ఉద్యోగుల (పెన్షనర్ల)సమావేశం నిర్వహిస్తున్నట్లు పెన్షనర్ల ప్రతినిధులు మునిరత్నం రాజు, సురేంద్ర నాద్ రెడ్డి తెలిపారు. సుండుపల్లె తెలుగుప్రాధమికపాఠశాలఆవరణలోఆదివారంఉదయం10గంటలకు నిర్వహి ంచేసమావేశానికిమండలంలోనిపెన్షనర్లఅందరూహాజరు కావలేనని కోరారు.

## దరిశ నారాయణ అనారోగ్యంతో మృతి నివాళులర్పించిన వైసీపీ నాయకుడు రమేష్ బాబు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** కోడూరు టౌన్ ఒంటెల నగర్ నివాసి అయిన కీర్తిశేషులు దరిశ. నారాయణ శెట్టి అనారోగ్యంతో మృతి ఆయన భౌతిక కాయానికి ఘన నివాళలు అర్పిస్తున్న కోడూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు ఆయన కుమారుడు బాలాజీ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం మైసూర్ వారి పల్లె పంచాయతీ లో ఉన్న శ్రీ కృష్ణుని ఆలయాలలో భక్తిశ్రద్ధలతో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఆలయ కమిటీ శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెల్లవా రుజాము నుంచి భక్తులు స్వామిని విశేష అలంకారంలో దర్శించుకు నేందుకు బారులు తీరారు. నిర్వాహకులు వారికి సులభంగా దర్శనం అయ్యేందుకు ఏర్పాట్లు చేశారు. శ్రీ వేణు గోపాలస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మూలమూర్తికి విశేష అభిషేకాలు, అనంతరం కనుల పండువగా అలంకారం చేశారు. పూజల్లో భాగంగా ఉదయం 6.30 గంటలకు విశేష పంచామృతాభిషేకం, 7.30 గంటలకు స్వామి వారికి నివేదన, మహా మంగళహారతి కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయం 10.30 గంటల నుంచి శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వార్ల కల్యాణోత్స వాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. కల్యాణ అనంతరం హాజరైన భక్తులకు పెద్ద ఎత్తున



అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విశేష పూజోత్సవాలు కొనసాగాయి. ఆలయ నిర్వాహక కమిటీ, అంతేకాకుండా అన్నదాన కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలందరూ పాల్గొనడం చాలా సంతోషంగా ఉన్నదని ఆలయ కమిటీ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నప్రజలందరికీధన్యవాదాలు తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ కృష్ణ కళ్యాణం



కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండల కేంద్రము లోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద యాదవ సంఘం అధ్యక్షుడు కుర్రా సుబ్రమణ్యం (మణి) ఆధ్వర్యంలో కృష్ణాష్టమి నీ పురస్కరించుకొని అంగరంగ వైభవంగా శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ కృష్ణ కళ్యాణం నిర్వహించడం జరిగింది. స్వామి కళ్యాణం అఖిల భారత యాదవ సంఘం కార్యదర్శి శ్రీధర్ బాబు దంపతులు చేతుల మీదుగా జరిపించారు. కళ్యాణం అనంతరం భారీగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కళ్యాణ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాజంపేట శాసన సభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి వారికి లడ్డు ప్రసాదం ను రాజంపేట నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి అందివ్వడం జరిగింది. బీజేపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడుసాయి లోకేష్ పట్టువస్త్రాలు సమర్పించారు. టిడిపి ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగళరాయులు కు హాజరు అన్నారు. మండలం నలుమూల నుండి భారీగా భక్తులు స్వామి వారి కళ్యాణం చూసేందుకు పెద్ద సంఖ్యలో వచ్చారు. సాయంకాలం ఉత్సవ మూర్తులను గ్రామోత్సవం నిర్వహించారు ఇందులో కోలాటం, విచిత్ర విశేషాలు, డిజె సౌండ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం రాత్రి ప్రత్యేక బాణసంచా కాల్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, లయన్స్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## రేపు పీలేరు రౌద్రాల గంగమ్మ ఆలయ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న రామకృష్ణారెడ్డి

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాపీలేరు పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో ఉన్న రౌద్రాల గంగమ్మ ఆలయ కమిటీ నాలుగవ చైర్మన్ గా సెంట్రల్ బ్యాంక్ విశ్రాంతి మేనేజర్ కేరామకృష్ణారెడ్డి సోమవారం ఉదయం బాధ్యతలు చేపట్టనున్నారు. గతంలోఈఆలయకమిటీఅధ్య క్షుడి గా విశ్రాంత ఉపాధ్యాయుడు సద్దల కృష్ణయ్య రెండుసార్లు, పెద్ద పెంచ లయ్యమూడుసార్లు , విశ్రాంత అటవీ శాఖ అధికారి భాస్కర్ రెడ్డి చైర్మన్ లగా ఉన్నారు. రామకృష్ణారెడ్డి సెం ట్రల్ బ్యాంక్ మేనేజర్‌గా ఉన్న ప్పుడు భూమిపై బంగారు నగలు పై వేలాదిమందికి రుణాలు ఇచ్చారు. ఉద్యోగ విరమణ తర్వాత సదుం రోడ్లోశిథిలావస్థలో ఉన్న శ్రీ రామాం జనేయ స్వాముల ఆలయాన్ని పునరుద్ధరించారు. ప్రస్తుతం ఆయన ఆలయధర్మకర్త మండలి అధ్యక్షుడిగా ఉన్నారు. ఆలయానికి పూర్వవైభవం రావడానికి తన సొంత నిధులు 26 లక్షలరూపాయలుదాతల నుండి 14 లక్షలరూపాయలుసేకరించి ఆలయా న్ని అభివృద్ధి చేశారు. ప్రతి సంవ



త్సరం శ్రీరామనవమి పండుగ రోజు అత్యంతవైభవంగా నిర్వహి స్తున్నారు. రాజకీయపరంగా తెలుగుదేశం పార్టీ అభిమానిఅసెంబ్లీప్రచాం ఎన్నికల సభలలో రామ కృష్ణారెడ్డిచురుకుగా పాల్గొనిప్రచారంచేసితనసొంత డబ్బు ను కూడా ఖర్చు చేసి అభ్యర్థి నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీ రావడానికి శ్రమపడ్డారు. ఇతనిదైవ భక్తి రాజకీయ చతురతనుగుర్తించిన నల్లారి రౌద్రాల అంకాలమ్మ గంగమ్మ ఆలయకమిటీ చైర్మెన్‌గా నియమిం చి నందుకుఅందరూ సంతోషిస్తున్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగుల సంఘము రాజంపేట తాలూకా అన్నమయ్య జిల్లా ఆధ్వర్యంలో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులసంఘముయానివర్సరీ డే సెలబ్రేషన్ టీ తాగుతూ ఉద్యోగుల సమస్యలుచర్చాకార్యక్రమంజరిగింది.ఇందులో తాలూకా అధ్యక్ష కార్యదర్శిలు సిద్ధరామయ్య రాజశేఖర్లు పాల్గొనడమైనది. ఈ కార్యక్రమములో ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన డిఏలు , ఐ ఆర్ మరియు పిఆర్‌సి సంబంధించి చర్చించడమైనది. ఈ కార్యక్రమములో డాక్టర్ అశ్విన్, పీస్ శ్రీధర్, రవి శంకర్ రాజు, బి యస్ యన రాజు తదితరులు పాల్గొనడం జరిగినది.



## టిడిపి కార్యకర్త ముల్లంగి సుబ్బరాజాను పరామర్శించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** చిన్నమండెం టౌన్ నందు గల టిడిపి కార్యకర్త ముల్లంగి నవీన్ తండ్రి ముల్లంగి సుబ్బరాజా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంబరాలు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంకు 2019 ఆగస్టు 16వ తేదీన గుర్తింపు వచ్చిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ మరియు ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ ఆదేశాలతో జిల్లా కేంద్రమైన అన్నమయ్య జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ అధ్యక్షతన శనివారం జెండా ఎగరవేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ నేటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి గుర్తింపు వచ్చి ఆరు సంవత్సరాల అయిందని ఈ ఆరు సంవత్సరాల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి యూనియన్ తరపున అనేక కార్యక్రమాలు చేసి విజయం సాధించడం జరిగిందని చెప్పారు. నాలుగో తరగతి ఉద్యోగినుండి గ్రూప్ వన్ అధికారుల వరకు ఉన్న ఏకైక సంఘం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంలో కొనసాగుతున్నారని అన్నారు. ఉద్యోగుల సమస్యలకై పోరాడుతున్న ఏకైక సంగం మన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ,ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన యూనియన్ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరిస్తున్నామని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు. యూనియన్ గుర్తింపు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జెండా ఆవిష్కరణతోపాటురండిటీ తాగుతూ మాట్లాడుకుందాం రాష్ట్ర కార్యవర్గం ఇచ్చిన పిలుపు మేరకు అన్నమయ్య జిల్లాలోని అన్ని తాలూకాలలో ఈ కార్యక్రమం విజయవంతం చేస్తూ ముందుకు వెళ్తాం అని జిల్లా అధ్యక్షులు అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు తలపెట్టిన ఈ టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమం ఉద్యోగులకు మంచి ఆమోదయోగ్యంగా ఉందని జిల్లా అధ్యక్షులు అన్నారు. జిల్లా కార్యదర్శి గురుప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులకు పీఆర్సీ ఎరియర్, డి ఎ ఎరియర్స్, సరెండర్ లీవ్స్ పెండింగ్‌లో ఉన్నాయి అవి త్వరగా చెల్లించాలి అని ప్రభుత్వానికీ విన్నవించారు . ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీప్రసాద్, జిల్లా కార్యదర్శి గురుప్రసాద్, తాలూకా అధ్యక్షులు ఓసాయికుమార్,కోశాధికారిసురేష్ బాబు, ఉపాధ్యక్షులు నాగేంద్ర ప్రసాద్, వేణు, పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు రాజా, సంఘ సభ్యులు రమేష్, శ్రీను, మణికంఠ, నాగదేవ , రవీంద్ర పాల్గొన్నారు.

# రాయచోటిని జిల్లా కేంద్రంగా ఉంచండి

**బాబు బ్రాండ్ కోసం జిల్లాల మార్పులు చేస్తున్నారా - అన్నమయ్య జిల్లా సాధన కమిటీ ఉపాధ్యక్షులు విజయభాస్కర్**



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** కొత్త జిల్లాలలో రాయచోటి పేరు లేకపోవడం బాధాకరం అని అన్నమయ్య జిల్లా సాధన కమిటీ ఉపాధ్యక్షులు సిబ్యాల విజయభాస్కర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాయచోటి జిల్లా ను తొలగించాలని చూస్తున్నారు ఇది రాయచోటి నియోజకవర్గం ప్రజలు జీర్ణించుకోలేని విషయం బాధాకరం అన్నారు. చంద్రబాబు నాయుడు రాయచోటిలో మీరు సభ పెట్టినప్పుడు రాయచోటిని జిల్లా కేంద్రంగానే ఉంచుతాను అని ఆరోజు మాటిచ్చారు ఈరోజు మాట తప్పుతాడేమోనని భయంగా ఉందన్నారు. రాయచోటి నియోజవర్గంలో ప్రజల అందరికీ ప్రజెంట్ ఉన్న అధికార పార్టీ ఎమ్మెల్యే రవాణా శాఖ మంత్రిగా కొనసాగుతున్న మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవ తీసుకొని ఈ ప్రాంత బిడ్డగా ఈ నియోజకవర్గ వాసిగా తన బానిని చంద్రబాబు నాయుడుకి వినిపించిరాయచోటినిజిల్లాకేంద్రంగానే కొనసాగేలా పోరాడాలని కోరుకుంటు న్నాము. అలాగే చూడాల్సిన బాధ్యత మంత్రి పైన ఉందన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పైన తనమీద ఉన్న ఎంతో నమ్మకంతో ఆయనను రాయచోటి నియోజకవర్గ వాసులు ఎమ్మెల్యేగా గెలిపించారు ఆ రుణంతీసుకోవాల్సినఅవసరం ఇప్పుడు వచ్చిందన్నారు. రాయచోటి జిల్లా కేంద్రంగా చేయడానికి ఆరోజుపార్టీలకుఅతీతంగా ప్రాంతాలకు అతీతంగా ఎంతోమంది నిరాహార దీక్షలు చేసి జిల్లా సాధన కమిటీ సభ్యులు పార్టీలకతీతంగా కులాలకు అతీతంగా అందరూ కష్టపడి పని చేసి రాయచోటి నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రంగా సాధించారన్నారు. కానీ ఈరోజు రాయచోటి జిల్లా కేంద్రంగాఉంటుందోపోతుందో అని అయోమ యంలో రాయచోటిప్రజలుఉన్నారన్నారు. చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి పైన కోపంతో తాను చేసిన జిల్లా కేంద్రాలను మార్చేసి తన పేరును తొలగించి బాబు పేరు వస్తాదని కొత్త జిల్లాలు ప్రకటించి ఈ జిల్లాలు అన్ని నేనే చేశాను అని భవిష్యత్తులో చెప్పుకోవడానికి అన్నారు.

# పెన్నా నది నీటిమట్టం పరిశీలిస్తున్న సిఐ

**పెన్నా వద్దకు వెళ్ళవద్దని హెచ్చరిక జారీ చేసిన సీఐ**

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** పెన్నా నది నందు ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు సిద్ధవటం లోని పెన్నా నదిలో నీటి జలాశయాలు పెరగడంతో సిఐబాబుశనివారంపరిశీలించారుఈ సందర్భంగా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు మాట్లాడుతూ పెన్నా నదిలో ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు పెన్నా నదిలో నీటిమట్టం రెట్టింపు అవుతుందని చేపల వేట వెళ్లే జాలర్లు చాపల వేటకు వెళ్ళవద్దని లోకాజ్వే వద్ద ఎవరైనా సంచరిస్తే కఠినమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరిక జారీ చేశారు పెన్నా నదిలో నీటిమట్టం తగ్గేవరకు ఇద్దరు పోలీసులను బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని పెన్నా వద్ద ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే సమాచారం తెలపాలని మండల వాసులకు తెలిపారు కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కొండయ్య స్థానిక పోలీసులు పాల్గొన్నారు



# వైభవంగా వేటూరి భార్గవ్,లక్ష్మీనవ్య వివాహ వేడుక

**- హాజరైన కూటమి నాయకులు,పాత్రికేయులు**



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువు మిట్ట,హమాలి కాలనీలోనివాసముంటున్నవేటూరి రమాదేవి,వి.కమలాకర్ జ్యేష్ట కుమారుడు భార్గవ్,కదిరినియోజకవర్గంగాండ్లపెంటకుచెందిన పాములూరి అంజనమ్మ, ఆంజనేయులులకుమార్తెపి.లక్ష్మీనవ్యలవివాహంబైపాస్ రోడ్డులోని ఆర్.ఆర్. కళ్యాణ మండపం నందు అత్యంత వైభవంగా జరిగింది.ఈ వేడుకకు టిడిపి నాయకులు డ్యాన్స్ రెడ్డెప్ప,బీజేపీ నాయకులు నాగరాజు,ది మదనపల్లె ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నక్కింటి రవీంద్ర,సహాయ కార్యదర్శి కే.ఈశ్వర్ రెడ్డి,ఇతర ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అదేవిధంగా పెళ్లి కుమారుడు,పెళ్లి కుమార్తె తరఫున పెద్ద ఎత్తున బంధువులు తరలిరావడంతో ఆర్.ఆర్.కళ్యాణ మండప ప్రాంగణం సందడి వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో పెళ్లి కుమారుడు బంధువులు భాస్కర్,శేఖర్ పాల్గొన్నారు.

# బిసి గురుకుల పాఠశాల సిబ్బందికి విశిష్ట సేవా పత్రాలు



**నందలూరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా నందలూరు మండలంలో గల మహాత్మ జ్యోతి బా పూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడినతరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేశ్వరి, డేటా ఎంట్రీ ఆపరేటర్ ప్రశాంత్ కలికిరి పాఠశాల సూపరింటెండెంట్ మనోహర్‌లు స్వాతంత్ర దినోత్స వం 2025 వేడుకల్లో ఆంధ్ర ప్రదేశ్ రవాణా శాఖ మంత్రి మం డిపల్లి రాం ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా విశిష్టసేవాపత్రాలను అందు కున్నారనిఆపాఠశాలప్రిన్సిపాల్ నాగేశ్వరి ప్రకటనలో తెలి పారు .ఇందుకు గానుపాఠశాల సిబ్బంది విద్యార్థులుఅభినందనలు తెలిపారు.

# ప్రశంసా పత్రాన్ని అందుకుతున్న రామ్మోహన్



**నందలూరు మేజర్‌న్యూస్:** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసు శాఖ నందు మచ్చలేని పనితీరుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ నుండి ఎస్ఐ .మన్నెం రామ్మోహన్ సేవా పథకాలను అందుకోవటం జరిగింది. అవిశ్రాంతంగా, అంకితభావంతో పనిచేసినందుల కు రాష్ట్ర పోలీస్ విభాగం నుండి పురస్కారం , సర్వీస్ నందు అత్యుత్తమ సేవలు అందించినందుకు మరియు నిబద్ధతగా విధులు నిర్వహించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ వారి నుండి పురస్కారం ( మెడల్)ఈ ఏడాది పాటు అద్భుతమైన పనితీరు తో పోలీస్ శాఖ నందు మెప్పించే విధంగా పనిచేసినందుకు ప్రశంసిస్తూ పత్రం. డిపార్ట్మెంటు నందు నా సేవలకు గుర్తింపుగా మూడు పథకాలను ఇవాళ కె. ఆనంద రెడ్డి స్పెషల్ పోలీస్ ఎస్పి గారి నుండి అందుకోవటం జరిగింది ఎస్. ఐ. రామ్మోహన్ తెలిపారు.

# బద్రి వెంకటరమణ భౌతిక కాయానికి ఎమ్మెల్యే ఘన నివాళి

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం రాయవరం గ్రామ పంచాయతీ వైయస్సార్సీపి నాయకుడు బద్రి రమేష్ తండ్రి వెంకటరమణ భౌతిక కాయానికి శనివారం రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి నివాళులర్పించారు.అనంతరంబద్రిరమేష్‌నివారికుటుంబ సభ్యుల్ని పరామర్శించారు.వీరివెంటజడ్పిటిసిఇస్మాయిల్, రెడ్డమ్మ, ఎంపీటీసీ నసీమా భాను, రాయవరంఎక్స్‌ఎంపీటీసీరషీద్‌భాష,రాయవరం వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకుడురషీద్ భాష, వైఎస్ఆర్సిపిఎస్టినాయకులు చంద్రనాయక్, పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్‌లో శ్రీ శక్తి ఫ్రీ బస్ ప్రారంభం

ప్రభుత్వం చెప్పిన మాట నిలబెట్టుకుంది మహిళా తల్లుల ఆనందం





**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** సూపర్ సిక్స్ పథకాలలో శ్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వరమనిచెప్పినమాటనిలబెట్టుకున్న రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, కు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని చిట్వేలి లోని ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్న తెలుగు మహిళా మణులు తెలిపారు. శ్రీ శక్తి ఉచిత బస్సును కొత్త బస్టాండ్‌లో సీనియర్ టిడిపి నాయకులు కాకర్ల లారీ సుబ్బరాయుడు, బాలు రామానుజుల నాయుడు, టిడిపి శ్రేణులతో కలిసి మహిళా మణులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమాల్లో పాల్గొని బస్సులో ఎక్కి జీరో టిక్కెట్టు తీసుకొని ప్రయాణించే విధంగా బస్సును చిట్వేలిలో ప్రారంభించారు. ఉచిత బస్సుకు తోరణాలుకట్టి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు చెప్పిన మాట ప్రభుత్వం నిలబెట్టుకునిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోసూపర్‌సిక్స్,సక్సెస్ అయిందన్నారు. దానికి నిదర్శనం శ్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ మైన అని ఈ సందర్భంగా వారు వెల్లడించారు. బస్సులో ప్రయాణించే మహిళలు ప్రభుత్వానికి హర్షంవ్యక్తంచేశారు. ఆనందంగాబస్సు ప్రయాణి స్తుండగా వారి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ బస్సులో ఎక్కిమహిళలువెళ్లారు. ఈకార్యక్రమంలో ముందు గా కొత్త బస్టాండ్‌లో ఉండే ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోనాయునిలాయర్ బాలాజీ, కాకర్ల నాగార్జుననాయుడు,వెంకటేష్‌రాజు, శంకర్ రాజు, మన్నూరు సుధీర్ రెడ్డి, మొసాటి సుబ్రహ్మణ్యం, డేరంగుల వెంకటేష్, రాయుని సుబ్బరాయుడు, పగడాల వెంకటేష్, తుంగ దినేష్, మహిళలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణా జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న నిస్సార్ అహమ్మద్

– ప్రత్యేక పూజలు నిర్వహించిన వైసిపి సమన్వయకర్త



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** శ్రీకృష్ణుడి దివ్యనామం తలస్తే కష్టాలన్నీ తొలగిపోవు,తెలియక చేసిన పాపాలు శ్రీకృష్ణ నామ జపంతో ప్రాయశ్చిత్తం చేసుకోవాలనే పెద్దల మాట ప్రతిఒక్కరూ పాటించాలని,జగద్గురువు శ్రీకృష్ణుని అనుగ్రహం మనందరికి కలగాలని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.శ్రీకృష్ణా జన్మాష్టమి సందర్భంగా శనివారం మదనపల్లె టౌన్,అనపగుట్ట గోవర్ధనగిరి రుక్మిణీ సత్యభామా సమేత శ్రీకృష్ణ ఆలయం,తెట్టు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించు కొని,ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సంద ర్భంగా మదనపల్లె గోవర్ధన గిరి శ్రీకృష్ణుని ఆలయ చైర్మన్ గురుశంకర్, ట్రెజరర్ వెంకటయ్య,జనరల్ సెక్రటరీ సురేష్,ఆలయ కమిటీ సభ్యులు చలపతి యాదవ్,జవిలి మోహన్ కృష్ణ ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ శ్రీ కృష్ణ భగవానుడి అనుగ్రహంతో అన్నింటా విజయాలు సిద్ధించాలని,ఈ పర్వదినం మన అందరి జీవితాల్లో సుఖసంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి,కౌన్సిలర్ రజని,ఈశ్వర్‌నాయక్,మునిశేఖర్,మిలటరీమల్లికార్జున, ఆనంద్ యాదవ్,శంక రానందస్వామి,అమరనాథరెడ్డి,కేశవ,యువనాయకుడు పవన్ తేజ,శంకరయ్య, ఖాన్,సాదిక్జబివుల్లా, యాసిన్,అబ్దుల్లా,శారదా రెడ్డి పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రం అందుకున్న ఆశావర్కర్ మౌనిక



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు మండలం సచివాల యం 3లో ఆశా వర్కర్‌గా పని చేస్తున్నచీమకుర్తి మౌనికకు స్వాతం త్ర దినోత్సవం పురస్కరించు కొని ఆమె చేసిన సేవలను గుర్తించి ఉత్తమ ప్రశంసా పత్రాన్ని సబ్ కలెక్టర్ చేతుల మీదుగా అందుకు న్నారు ఈ సంద ర్భంగా తోటి ఆశా వర్కర్లుచీమకుర్తిమౌనికను ప్రజలు ,సిబ్బందిఘనంగా అభినందించారు.

## ఉత్తమ ప్రతిభకు ప్రశంసా పత్రం



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో హెల్త్ సూపర్వైజర్‌గాపనిచేస్తున్న కొండూ రు బాలకృష్ణంరాజు కు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన సేవలను గుర్తించి ప్రశంసా పత్రాన్ని రాజంపేటసబ్‌కలెక్టర్‌చేతుల మీదు గా ప్రశంసా పత్రాన్ని అందుకు న్నారు ఎన్నో సంవత్సరాలుగా వైద్య సేవలను అందజేస్తున్న తరుణంలో ఆయన సేవలను గుర్తించి శుక్రవారం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

# శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ కళ్యాణ మహోత్సవం

మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయులు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** శనివారం శ్రీ కృష్ణ జన్మాష్టమి పండుగను పురస్క రించుకుని నందలూరు అరవపల్లిలో కృష్ణ మం దిరం వద్ద ఏర్పాటుచేసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ కళ్యాణ మహోత్సవానికి కమిటీ సభ్యులు, గ్రామస్తుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్సీ,తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాలచంగల్ రాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు స్వామివారి దుశ్యాలువ పూలమాలతో ఘనంగా సత్కరించివేదమంత్రాలతోఆశీర్వదించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీకృష్ణ కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బత్యాల చెంగల్ రాయులును వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తుల పూర్ణ కలశంతో ఎదురెల్లి మేళ తాళాలతో బానిసంచా పేలుస్తూ పూలు చాలుతూశాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు సాయి లోకేష్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ బాబు ఇంకా పలువురు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా భక్తులు పాల్గొన్నారు.



# ఒంటిమిట్ట నూతన జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డికి ఘన సన్మానం



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** ఇటీవల ఒంటిమిట్టలో ముగిసిన జడ్పిటిసి ఉప ఎన్నికలలోకూటమితెలుగుదేశంపార్టీఅభ్యర్థి అఖండ మెజారిటీతో జయకేతనం ఎగురవేసి ఒంటిమిట్ట జడ్పిటిసి కూటమి అభ్యర్థి అద్దలూరి ముద్దుకృష్ణారెడ్డికి, రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారికి సిద్ధవటం మండలంలోని తెలుగు తమ్ముళ్లు రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శాలువా వేసి ఘనంగా సన్మానించి శుభాభినందనలు తెలియజేశారు. అనంతరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డిక్లస్టర్ ఇంచార్జి దారపునేని దశరథ రామానాయుడు మాట్లాడుతూ కూటమి నాయకులకు కార్యకర్తలకు ఒంటిమిట్ట ప్రజలకు ప్రతి ఒక్కరికి కూటమి అభ్యర్థిని గెలిపించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు, మాజీ సర్పంచ్ మాజీ నిత్య పూజ కోన చైర్మన్ రాజేంద్రప్రసాద్ యాదవ్, భాకరాపేట సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిది నరసింహారెడ్డి, మాధవరం హరిప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పోలీసుల కవాతు విజయవంతం

పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో పోలీసులు ప్రదర్శించిన కవాతు అద్భుతంగా విజయవంతమైంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ విద్యాసాగర్ నాయుడు పోలీసు అధికారులను, సిబ్బందిని,పోలీసు బ్యాండ్, హెూం గార్డ్స్, ఎన్సీసీ, గైడ్స్ స్కౌట్స్‌ను అభి నందించారు. పోలీసుల కవాతు విజ యవంతం కావడం పట్ల ఎస్పీ సంతోషం వ్యక్తం చేశారు. వారి కృషి, అంకితభావం అభినందనీ యమని కొనియాడారు. ఆయన మాట్లాడుతూ దేశ భద్రత ప్రజల రక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తారు. మీ క్రమశిక్షణ, నిబద్ధత, మరియు అంకితభావం ఈ కవాతులో స్పష్టంగా కనిపించాయి. దేశానికి సేవ చేయాలనే మీ స్ఫూర్తిని చూసి గర్విస్తున్నాను. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు కృషి చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ అభినందనలు పోలీసు సిబ్బందిలో మరింత ఉత్సాహాన్ని నింపాయన్నారు.

## మానవతా సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుభ్రత పరిశుభ్రత కార్యక్రమం

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మానవతా సంస్థ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికుల సహకా రంతో శుభ్రత పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను, వేస్ట్ పదార్థాలను తీసివేసి శుభ్రపరచడం జరిగింది . ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ సభ్యులు లక్ష్మయ్య నాయుడు,రవీంద్రనాథ్ రెడ్డి,నరసింహా, హరి కుమార్, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగలా ఆడికృతిక,కృష్ణాష్టమి వేడుకలు

– పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పట్టణంలో పలు ఆలయాల్లో కృష్ణాష్టమి,ఆడికృత్తిక పండుగలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ పర్వదినాల్లో ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.నిమ్మనపల్లి రోడ్డులో గల వళ్ళి దేవసేన శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఆలయ ధర్మకర్తలు రాచపల్లి అనురాధ సుబ్రహ్మణ్యంలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వామివారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆడికృత్తిక వేడుకలను శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో బ్రహ్మాండంగా నిర్వహిస్తారని,ఈ ఏడాది సైతం ఆలయ ధర్మకర్తలు రాచపల్లి అనురాధ సుబ్రహ్మణ్యంలు భక్తులకు అద్భుతమైన ఏర్పాట్లు చేశారని ప్రశంసించారు.భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ,సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు.ఆ సుబ్రహ్మణ్య స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఇందులో భాగంగా ఎమ్మెల్యే భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు.అనంతరం ఆలయ ధర్మకర్తలు రాచపల్లి అనురాధ సుబ్రహ్మణ్యంలు మాట్లాడుతూ ఆలయంలో ఆడికృతిక వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగిందని,తమ ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.



## శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయంలో శ్రావణమాస పూజలు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** శ్రావణ మాసం నాలుగవ శనివారాన్ని పురస్కరించుకొని పుంగనూరు శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది.ఉదయం నుంచే వేలాదిమంది భక్తులు స్వామి వారి దర్శనం కోసం తరలివచ్చారు.ఇందులో భాగంగా విశ్రాంత డీఎస్పీ సుకుమార్ బాబు స్వయంగా వందలాది మందికి ప్రసాదం పంపిణీ చేశారు.అనంతరం ఆలయ సిబ్బంది అందరికీ నూతన వస్త్రాలను పంపిణీ చేసి సత్కరించారు.కార్యక్రమంలో సీఐ సుబ్బారాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షుడు సి.వి. రెడ్డి,ఆర్యవైశ్య సంఘ నాయకుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో దర్శనం సజావుగా సాగింది.ఈ సందర్భంగా విశ్రాంత డిఎస్పి సుకుమార్ బాబు హిందువులకు శ్రావణమాసం ఎంతో పవిత్రమైందని,శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నాలుగు వారాలపాటు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారన్నారు.

## శ్రీకృష్ణపరమాత్ముడి కృపాకటాక్షాలు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలి

– కనుగొండ మద్దిరెడ్డి,సర్పంచ్ పసుపులేటి చలపతిల ఆకాంక్ష



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రజలపై ఎల్లవేళలా శ్రీకృష్ణుడి అనుగ్రహం ఉండాలని తంబళ్లపల్లి మల్లయ్య కొండ మాజీ చైర్మన్ కనుగొండ మద్దిరెడ్డి, కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతిలు ఆకాంక్షించారు.మదనపల్లి పట్టణం అనపగుట్ట నందు నిర్మించిన గోవర్ధన్ గిరి ఆలయంలో శ్రీకృష్ణుడిని తంబళ్లపల్లి మల్లయ్యకొండ మాజీ చైర్మన్ కనుగొండ మద్దిరెడ్డి,కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి,ఆయన తనయుడు పసుపులేటి శశి లు దర్శించుకున్నారు.వారికిఆలయకమిటీసభ్యులుపుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికి,కండువాలతో సన్మానించారు.అనంతరం పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా కనుగొండ మద్దిరెడ్డి, సర్పంచ్ చలపతిలు మాట్లాడుతూ శ్రీకృష్ణుడుని దర్శనం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఆయన ఆశీస్సులు కోసం భక్తులు పెద్దఎత్తున తరలిరావడం,వారి కోసం అన్నదానం వంటి ఏర్పాట్లలను చెయ్యడంపై కమిటీ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో శంకర్ యాదవ్, రెడ్డెప్ప యాదవ్,ఉప సర్పంచ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లి హౌసింగ్ డిఈ దీన దయాల్ రాజుకు ఉత్తమ ప్రశంసా పత్రం

– మంత్రి,జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రదానం



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాష్ట్ర రవాణా,క్రీడా యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతుల మీదుగా మదనపల్లి హౌసింగ్ డిఇ దీన దయాల్ రాజు ఉత్తమ ప్రశంసా పత్రాన్నిఅందుకున్నారు.79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగరీత్యా అత్యంత ప్రతిభ చూపిన వారికి మంత్రి,జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు,అవార్డును అందుకున్నారు.ఇందులో భాగంగా మదనపల్లి హౌసింగ్ డిఈ దీన దయాల్ రాజు మంత్రి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు తనబాధ్యతనుమరింత పెంచిందని,ప్రజలకు మున్ముందు మరింత నిస్వార్ధమైన సేవలు అందిస్తానని ఆయన స్పష్టం చేశారు.ప్రశంసా పత్రం అనుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు